జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం | 29 | జూలై | 2025 | పేజీలు : 7

# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ



- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కట్టుకోవాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

2





## నేడు సాగర్ గేట్ల ద్వారా నీరు విడుదల

ఉదయం పది గంటలకు నీటిని విడుదల చేయనున్న మంత్రులు

2

# ప్రజాప్రభుత్వంలో పేదవాడి కల సహకారం



- పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు
- గత పది సంవత్సరాల్లో సంక్షేమానికి నోచుకోని ప్రజలకు 18 నెలల ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నాం : ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, జులై 28 (ప్రజాజ్యోతి) : పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, గత పది సంవత్సరాల్లో సంక్షేమానికి నోచుకోని ప్రజలకు 18 నెలల ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నామని తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డ్ లు, ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ.... పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమ-ర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్, 10 లక్షల వరకు

మిగతా 2లో..

- ఎమ్మెల్యే కుంభం 2.21 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నాం



# అభివృద్ధికి బాటలు

భూదాన్ పోచంపల్లి, జులై 28 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని ధోతిగూడెం, జుబ్లాక్ పల్లి, దంతుర్, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో 2.21 కోట్ల పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా పరిశీలించారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం

మిగతా 2లో..

# అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డుల పంపిణీ

నాగారం, జూలై 28 (ప్రజాజ్యోతి) : అర్హులైన ప్రతి పేదవానికి రేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లాలోని నాగారం, జాజిరెడ్డిగూడెం లలో జరిగిన కార్యక్రమాలలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో కలెక్టర్ మాట్లాడుతూ పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరి చేస్తామన్నారు. నాగారం గ్రామంలో కొత్తగా నూతన రేషన్ కార్డులు 429 మంజూరు అయ్యాయని, కార్డులలో కొత్త వారి చేర్పులు 919 మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు కట్టుకోవాలని, ఇంటికి కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. వర్ధమాన కోటలో కేజీబీవీ ప్రారంభించడం జరిగిందని, ఇది ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తమ పిల్లలను కేజీబీవీలో చేర్పించి మంచిగా చదువు చెప్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తిచేసుకోని వినియోగంలోకి తెచ్చుకోవాలని, దీని ద్వారా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. గ్రామంలోని స్కూల్ మరియు సబ్ సెంటర్ ని కూడా ప్రజలు మంచిగా ఉపయోగించుకొంటు ఉద్యోగులకు సహకరించాలని కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇప్పటివరకు 1400 కోట్లు ప్రభుత్వ మంజూరు చేసినట్లు తెలిపారు. నాగారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డు పొందిన లబ్ధిదారుకుదారులకు తమ చేతుల మీదుగా మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. జాజిరెడ్డిగూడెం లో 20లక్షల తో గ్రామపంచాయతీ కార్యాలయం కొరకు శంకుస్థాపన చేశారు. ఈ గ్రామపంచాయతీ భవనానికి అదనంగా 10 లక్షలు మంజూరు చేసి, పెద్ద గ్రామపంచాయతీ భవనానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. ఈ గ్రామానికి గొప్ప చరిత్ర ఉందని, దీని అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని శాసనసభ్యులు తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు లబ్ధిదారులకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలోని యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి అందరి తోడ్పడాలన్నారు. గతంలో మంజూరు చేసిన నిధులతో దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారూ.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్లు గుడిపాటి సైదులు, చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్, నాగారం తాసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో మారయ్య ,సీనియర్ అసిస్టెంట్ షఫీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలో పేదవాడి కల సహకారం

మొదటి పేజీ తరువాయి...

ఆరోగ్యశ్రీ, రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.పదేళ్లలో తుంగతుర్తి నియోజకవర్గంలో చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, అన్నారు.ముఖ్యంగా తుంగతుర్తి మండల వ్యాప్తంగా మొదటి విడతగా పైలెట్ ప్రాజెక్టు కింద 38 ఇండ్లు, రెండో విడతగా 290 ఇండ్లు మంజూరు చేశామని,త్వరలో మూడు విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు 1233, యూనిటీ యాడింగ్ 1380 కార్డులు మంజూరు అయినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా విరామం లేకుండా పనిచేస్తుంటే, అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, కేటీఆర్ చెల్లని రూపాయి అని ఈ సందర్భంగా కేటీఆర్ తీరుపై మండిపడ్డారు.కెసిఆర్ అవినీతి కారణంగా లక్ష కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం మూడేండ్లకే కూలేశ్వరం అయిందని.. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఇంతటితో ఆగిపోలేదని, ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాధవ్, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష కుమార్,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, హౌసింగ్ డిఈ జబ్బార్, డిపిఓ యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, జిల్లా నాయకులు ఎల్సోజు నరేష్, సుంకరీ జనార్ధన్,రేగటి రవి,పెద్ద బోయిన అజయ్,కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, కాసర్ల గణేష్,నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కొండ రాజు, రేగటి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాగర్ గేట్ల ద్వారా నీరు విడుదల



నాగార్జునసాగర్, జులై 28 (ప్రజాజ్యోతి) : నాగార్జున సాగర్ జలాశయానికి వరద ఉధృతి రోజురోజుకూ పెరుగుతోంది,శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకూ కృష్ణమ్మ భారీగా వచ్చి చేరడంతో గేట్ల ద్వారా నీరు విడుదల చేయనున్న మంత్రుల బృందం,సోమవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,నాగార్జునసాగర్ ప్రాజెక్టు మంగళవారం ఉదయానికి పూర్తి స్థాయిలో నీరు చేరుతుండడంతో, మంగళవారం ఉదయం పది గంటలకు భారీ నీటిపారుదల శాఖ,పౌరసరఫరాల మరియు ఆహార శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి అందించి ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తారని అధికారులు తెలిపారు,వారితోపాటు మంత్రుల బృందం రోడ్డు భవనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,షెడ్యూల్ తెగల మరియు మైనార్టీ శాఖ మంత్రి,నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొంటారు,అనంతరం మంత్రుల చేతుల మీదుగా పెద్దవూర మండలంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తారని పెద్దవూర మండలం ఎంఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు కార్డుల లబ్ధిదారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## డి 37 కాల్వకు నీటి విడుదల

### రైతు సంక్షేమమే ధ్యేయం



నల్గొండ, జులై 28 (ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,వ రాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య అన్నారు. సోమవారం నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామంలో ఎస్ఎల్బిసి కాలువ నుంచి డి-37 కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఇప్పటికే నాట్లు వేశారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డి37 కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్గొండ నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందుకు పోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జూలకంటి వెంక రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పనస శంకర్, వజ్జ సత్యనారాయణ సత్యనారాయణ ,వడ్డాల జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులు పర్యటన సందర్భంగా హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాన్ని పరిశీలన



నాగార్జునసాగర్, జులై 28 (ప్రజాజ్యోతి) : నాగార్జునసాగర్ లో మంగళవారం మంత్రుల బృందం పర్యటన సందర్భంగా హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాన్ని నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,పరిశీలించారు, సోమవారము,విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య తో కలిసి స్థానిక సాగర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ ల్యాండింగ్ స్థలాన్ని పరిశీలించారు మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల కార్యక్రమానికి మంత్రుల బృందం పాల్గొననున్నారు,ఈ సందర్భంగా సాగర్ సిఐ శ్రీను నాయక్ మాట్లాడుతూ మంత్రుల బృందం పర్యటనకు సాగర్ లో ఏర్పాట్లను పూర్తి చేశాం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి బాటలు

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, గత పది సంవత్సరాల్లో సంక్షేమానికి నోచుకోని ప్రజలకు 18 నెలల ప్రజాపాలనలో ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నామని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి సామ మధుసూదన్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి సింగిల్ విండో వైస్ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ గునిగంటి రమేష్ గౌడ్ వివిధ గ్రామాల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్ష కార్యవర్గము నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఆలేరులో రేషన్ కార్డుల పంపిణీ

### కార్యక్రమానికి ఇన్చార్జి మంత్రి అట్లూరి లక్ష్మణ్, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరు



ఆలేరు, జూలై 28 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 29న ఆలేరు పట్టణంలోని రేషన్ కార్డుల ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మంగళవారం సాయంత్రం 4:00 గంటలకు ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్స్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు అట్లూరి లక్ష్మణ్ తో పాటు, రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆయా మంత్రులు ప్రజలతో స్వయంగా కలిసివుండి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించనున్నారని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం ద్వారా ప్రభుత్వ లక్ష్యం సఫలమవుతుందనే దృష్టితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలి

**సభ్యత్వ నమోదులో పేర్లు నమోదు చేసుకుంటున్న ఉపాధ్యాయులు**
**పిఆర్టియు టీఎస్ నాయకుల డిమాండ్**




ఆలేరు, జూలై 28 (ప్రజాజ్యోతి) : పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ వెంటనే మంజూరు చేయాలని పిఆర్టియు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ అన్నారు. ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షుడు మాధవి జోసెఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పదివేల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 11, 12 నెంబర్ల ప్రభుత్వ జీవోలను సవరించి, కామన్ సీనియారిటీ ఆధారంగా పదోన్నతులు కల్పించాలని, వచ్చే సెప్టెంబర్ 1న సీపీఎస్ విధానం వ్యతిరేకంగా పార్క్ వద్ద నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల చైర్మన్ బూడిద శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బుషాక రాములు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రావుల సత్యనారాయణ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నా. రెడ్డి దశమంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సైదులు, మండల అసోసియేట్ అధ్యక్షులు గుండెబోయిన మల్లయ్య, పోరెడ్డి రంగయ్య, సుదర్శన్, సంపత్, శేఖర్, సంజీవరెడ్డి, సంగీత, రేణుక, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్



గరిడేపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి,ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా జె.ప్రసన్న కుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి బాలురకు హాస్టల్ వసతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు డేస్కాలర్ సీట్లు ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శికి రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఆహ్వాన పత్రిక అందజేత

**జూలై 29న లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవం**
**ఆహ్వాన పత్రిక అందజేస్తున్న వంగపల్లి అంజయ్య స్వామి**



ఆలేరు, జూలై 28 (ప్రజాజ్యోతి) : ఈనెల 29న కాచారం గ్రామంలో వెలిసిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో జరగనున్న శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణ మహోత్సవానికి తరలిరావాలని విజ్ఞప్తి చేస్తూ ఆ దేవాలయం పూజారి, దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షుడు, వాసవి ఉపాసకులు, ఐవిఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆలేరు మండల వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి సముద్రాల రవి దంపతులకు ఆహ్వాన పత్రిక సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ జూలై 29న కాచారం గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా నిర్వహించనున్న శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో జరగనున్న విశిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించామని తెలిపారు. వైశ్య సంఘానికి సహకారం అందిస్తున్న సముద్రాల రవి గుప్త దంపతుల సేవాభావాన్ని ప్రశంసించారు.

## పబ్లిక్ మూత్రశాలలు తెరవలని వినతిపత్రం




భూదాన్ పోచంపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) : మున్సిపాలిటీలోని భువనగిరి రోడ్డు సమీపంలోని పబ్లిక్ మూత్రశాలలు గత పది రోజులుగా తెరవడం లేదు. దీనితో దుకాణాదారులకు, ఆర్టీసీ, ఆటో డ్రైవర్లకు వివిధ గ్రామల నుండి వచ్చిన పబ్లిక్ చాల ఇబ్బంది కారంగా మారిందని వెంటనే ప్రజల సౌకర్యర్థమ్ వెంటనే తెరిపించాలని స్థానికులు మున్సిపల్ కమిషనర్కు వినతిపత్రం అందజేశారు.

## వైశ్య రాజకీయ రణభేరిని విజయవంతం చేయాలి

**జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు**

గరిడేపల్లి, జులై 28 (ప్రజాజ్యోతి) : హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఆగస్టు 3వ తేదీన నిర్వహించే ఆర్యవైశ్య రాజకీయ రణభేరి సభను విజయవంతం చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ కోరారు. సోమవారం సూర్యాపే ట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘ సమావేశం నిర్వహించారు. రణభేరికి సంబంధించిన పోస్టర్ను ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆవిష్క రించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం,హక్కుల సాధన కోసం రణభేరి నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని అన్ని మండలాల నుంచి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.జనాభా ప్రాతిపదికన వైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరినే శ్రీధర్, అదనపు ప్రధాన కార్యదర్శి నూనె నాగన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఓరుగంటి పురుషోత్తం, తాటికొండ లక్ష్మణ్,పైడిమర్రి నరసింహారావు,గెల్లి సతీష్, వీరమల్ల రమేష్, శ్రీరంగం ప్రసాద్,రత్నాకర్,బూరుగు శంకర్, పబ్బతి సురేష్, ఓరుగంటి వీరస్వామి,ఈగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన



గరిడేపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) : బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలని డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ చైతన్య అన్నారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం బాలికల సంక్షే మం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015లో ఏర్పాటు చేసిన పథకం అని తెలిపారు. బాలికలకు చదువు యొ క్క విశిష్టత, జీవితంలో ఎన్ని సమస్యలు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిల బడాలని అన్నారు. గురు వులను, తల్లితం డ్రులను గౌరవించి చదువులో ఉన్నత శిఖరాల అవ రోధించాలని అన్నారు. రుతుక్రమ పరిశు భ్రత నిర్వహణ గురించి వివరంగా తెలియచేయడం జరిగింది. అదేవిదంగా సోషల్ మీడియా పట్ల అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్య క్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కుక్కడపు వినోద్,ఏంటిఏస్ భవ్యశ్రీ, పాఠశాల ఎస్ఓ శైలజ, ఉపాధ్యాయురాలు కల్పన, సిబ్బంది,విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం



నడిగూడెం, జులై 28 (ప్రజాజ్యోతి): దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల నికర ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు. సోమవారం కర్విరా ల గ్రామంలో కడకంచి కమలమ్మ వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న సందర్భంగా మేఘ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయిల్ పామ్ మొక్కను నాటె కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందని మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు తొండల నరేష్తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పులిచింతలకు కొనసాగుతున్న వరద ప్రవాహం

*మూడు యూనిట్ల ద్వారా 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి*



చింతలపాలెం, జూలై 28 (ప్రజాజ్యోతి) :ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో పులిచింతల ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేస్తుండడంతో ఇన్‌ఫ్లో స్వల్పంగా పెరిగింది. సోమవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 27.1423 టీఎంసీలకు చేరింది. పూర్తి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 161.350 అడుగులకు చేరింది. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 31,990 క్యూసెక్కులు నమోదు కాగా, ప్రాజెక్టు ఎడమవైపున ఉన్న తెలంగాణ జెన్‌కో ద్వారా ద్వారా విద్యుత్ ఉత్పత్తి కోసం 10,000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. పులిచింతల విద్యుత్ కేంద్ర సామర్థ్యం 120 మెగావాట్లు కాగా, ప్రస్తుతం మూడు యూనిట్ల ద్వారా 60 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు.

## పశువులను తరలిస్తున్న వాహనం పట్టివేత



చౌటుప్పల్, జులై 28 (ప్రజాజ్యోతి) : అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీని సోమవారం చౌటుప్పల్ పోలీసులు పట్టుకున్నారు. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం సంత నుండి హైదరాబాద్ లోని బహదూర్ పుర కు లారీలో తరలిస్తున్నారు. జాతీయ రహదారి 65 కైతాపురం వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా 38 పశువులు పట్టుబడ్డాయి. పట్టుబడిన పశువులను రాజపేట గోశాల తరలించారు. డ్రైవర్ మహమ్మద్ మోహినుద్దీన్ పైన కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

## ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులకు దరఖాస్తులు ప్రారంభం

*యువతకు శిక్షణ, ఉపాధి అవకాశాలు : కన్వీనర్ హరికృష్ణ*

ఆలేరు, జూలై 28 (ప్రజా జ్యోతి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్య శిక్షణను పెంపొందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను అందించేందుకు ఆలేరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి)లో 2025 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కన్వీనర్, ప్రిన్సిపల్ బి.హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సెంటర్‌లో యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఆధునిక పరిశ్రమల ద్వారా ఉపాధి పెంచుకునేందుకు అధునాతన కోర్సులు అందుబాటులో ఉన్నాయి అన్నారు. వాటిలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్ CNC మిషన్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్స్ కోర్సుల ద్వారా విద్యార్థులకు ఉద్యోగుల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కలిసి ప్రభుత్వ ఐటీఐ ఆలేరును సంప్రదించి సీటు పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసేందుకు వెబ్‌సైట్ : https://iti.telangana.gov.in మరిన్ని వివరాలకు బి హరికృష్ణ, ప్రిన్సిపల్ 98668 43920 కు సంప్రదించాలని తెలిపారు.

# సిపిఐ నాలుగో మహాసభలు జయప్రదం చేయండి

*జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెక్క వెంకటేష్*



ఆలేరు, జూలై 28 (ప్రజా జ్యోతి) : ఈనెల 29న వలిగొండలో జరిగే సిపిఐ జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సిపిఐ మహాసభలను జయప్రదం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యతగా భావించాలి అన్నారు. వేగంగా వంద సంవత్సరాల ప్రజా ఉద్యమాల చరిత్రను సొంతం చేసుకున్న సిపిఐ, 1925 డిసెంబర్ 26న స్థాపితమై ప్రజల కోసం నిరంతర పోరాటాలు చేస్తూ ముందడుగు వేసిందన్నారు. భూసేకరణ, తాగునీరు, సాగునీరు, కార్మికుల, రైతుల, పేదల హక్కుల కోసం సిపిఐ పార్టీ అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన విశిష్ట చరిత్రను కలిగి ఉంది అని వెంకటేష్ గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో సిపిఐ పాత్రను స్మరించుకున్న ఆయన, భూమి కోసం, భుక్తి కోసం రైతన్నల చేతుల్లో ఒకచేత పెన్ను, మరొకచేత గనుబట్టి నైజాం రాజును నిలదీసిన చరిత్ర సిపిఐదే. ప్రజా కాల్ల చేతిలోనే 4,500 మంది అమరులై ప్రజా ఉద్యమానికి ప్రాణాలు అర్పించారు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రజల సమస్యలపై నిరంతర ఉద్యమాలు నడిపిన సిపిఐ, ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఇళ్ల స్థలాల కోసం, ప్రభుత్వ భూముల పంపిణీ కోసం పేదల పక్షాన పోరాటాలను కొనసాగిస్తోందని చెప్పారు. ఈ నాలుగో మహాసభలో అనేక అంశాలపై చర్చించునున్నాం. ప్రజల సమస్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని, సిపిఐ అనేది ప్రజల కోసం, ప్రజల మధ్య ఉండే పార్టీ నమ్మిన సిద్ధాంతాలకూ, త్యాగాలకూ వెనక్కి తగిలే ప్రసక్తే లేదు అని చెక్క వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలైన సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు సభ్యుల ఎన్నికల్లో కూడా సిపిఐ పోటీ చేస్తూ ప్రజల పక్షాన నిలుస్తోంది అన్నారు. ఇది నిజం నిజం కమ్ నిజం, సిపిఐ ప్రజల పక్షాన నిలిచే పార్టీ అని చెక్క వెంకటేష్ స్పష్టంచేశారు.

## వైశ్య రాజకీయ రణభేరిని జయప్రదం చేయాలి

*వెంపటి వెంకటేశ్వరరావు*



చింతలపాలెం, మేళ్లచెరువు జూలై 28 (ప్రజా జ్యోతి) : వైశ్యుల ఆత్మగౌరవం, రాజకీయ హక్కుల సాధన లక్ష్యంగా వచ్చే నెల 3న హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఆర్య వైశ్యుల అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మేళ్లచెరువు మండల కేంద్రంలో వరగాని నాగరాజు నివాసంలో జరిగిన ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. "మేమెంతో మాకంత" అనే నినాదంతో వైశ్యులు తమ రాజకీయ స్వరాన్ని వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఆర్యవైశ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు వరగాని నాగరాజు మాట్లాడుతూ స్థానిక సంస్థల నుంచి శాసనసభ, పార్లమెంట్ వరకూ అన్ని స్థాయిల్లో వైశ్యులు రాజకీయంగా చైతన్యమవాలని, రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో గరినే శ్రీధర్, ఒరుగంటి పురుషోత్తం, నూనె నాగన్న, గోళ్ళ సంగయ్య, కొప్పురావూరి విజయశంకర్, నాళ్ల రామారావు, ఒరుగంటి నరసింహారావు, నకరికంటి గురునాథం, కటకం కేశవరావు, తవ్వా ధనుంజయ, ఊటుకూరు లక్ష్మీపతి, గుండా మోహన్ రావు, బొడ్డు మల్లికార్జున్, వంగవీటి సాయిబాబా, మారం ప్రసాదరావు, గోళ్ళ సతీష్, రావమడుగు సుధాకర్, దామెర సాయి, వంకాయల గురునాథం, చెక్క గోపి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

*ఆలేరులో శ్రావణ సోమవారం సందర్భంగా రుద్రాభిషేకాలతో శివతత్వ సందేశం*



ఆలేరు, జూలై 28 (ప్రజాజ్యోతి) : శ్రావణ మాసం మొదటి సోమవారం పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని పలు శైవ క్షేత్రాలలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణములోని శ్రీ చాముండేశ్వరి స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రఘు నిర్వహించారు. సోమవారం అయిన సందర్భంగా ఉదయం నుండి భక్తుల రద్దీ కనిపించింది. ఉపవాస దీక్షలతో, శివనామ స్మరణలతో మంగళ స్వరాల నడుమ ఆలయ ప్రాంగణం దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఆలయ పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పుష్పార్చనలు, శివనామ సంకీర్తనలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు కుటుంబ సమేతంగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. మహిళలు భక్తిపూర్వకంగా దీపారాధనలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. శ్రావణ సోమవారాల సందర్భంగా ప్రతి సోమవారం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ పూజారి తెలిపారు.

# ఘనంగా గంగుల రాజిరెడ్డి జన్మదిన వేడుకలు



రామన్నపేట జులై 28( ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, పున్న జగన్ మోహన్, పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్,



పూస బాల నరసయ్య, గంపల రామచంద్రారెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి,గోదాసు పృద్వి రాజ్, ఎండి రెహన్, మదురు జ్యోతి,వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి, పెద్దగోని వెంకటేశం,ఎండి అక్రమ్, కడమంచి సంధ్య,గురజాల అంజిరెడ్డి, ఎండి నాసర్, బొడ్డు సురేందర్ రావు,చలమల్ల లింగారెడ్డి, గోదాసు శ్రీమన్నారాయణ,కొండ శేఖర్, మేడి రాములు, సుక్క శ్రావణ్, ఎడ్ల సురేందర్ రెడ్డి,సాల్వేరు లింగం,కోట సుధాకర్, కూనూరు క్రిష్ణ, ఎర్ర శేఖర్, గార్దాసు సురేష్, కక్కిరేణి విజయ్, నోముల చిరంజీవి, గొలుసుల ప్రసాద్,బొంత మల్లేష్,కొమ్ము శేఖర్, నోముల ప్రవీణ్, నోముల విష్ణు, గురుకు శివ తదితరులు పాల్గొన్నారు.

# హెపటైటిస్ వ్యాధిపై అవగాహన




గరిడేపల్లి, జూలై 28 (ప్రజాజ్యోతి) : హెపటైటిస్ వ్యాధిపై అవగాహన కల్పించినట్లు డా, వి.నరేష్ తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్ లైఫ్‌వన్ లివర్' థీమ్‌తో 28 జూలై 2005 నుంచి జరుపుకుంటునామన్నారు. శరీరంలో అత్యంత కీలకమైన అవయవాల్లో కాలేయం ఒకటి అని జీర్ణ క్రియ సాఫీగా సాగాలన్న, వ్యాధి నిరోధక వ్యవస్థ సక్రమంగా ఉండాలన్నా కాలేయమే ప్రధానం అన్నారు. కలుషిత నీరు,ఆహారం అలాగే కొన్ని రకాల వైరస్ ల వలన ఈ వ్యాధి సంభవిస్తుందన్నారు. హెపటైటిస్ ఏ,బీ,సీ,డీ,ఇ అనే ఐదు రకాల వైరస్‌లు వల్ల కాలేయ సమస్య ఏర్పడుతుందనీ, హెపటైటిస్ అంటే లివర్‌కు కలిగే వైరల్ ఇన్‌ఫెక్షన్ అని వీటిలో ఏ,డీ,ఇ రకాలు ప్రమాదకరమైనవి కావు అన్నారు. కొద్దిరోజుల పాటు పచ్చకామెర్లు వచ్చి తగ్గిపోతాయి,కానీ బీ,సీ వైరస్ మాత్రం ప్రమాదకరమైనవి అని తెలిపారు. వీటి నుంచి అంత వేగంగా బయటపడే అవకాశం లేదనీ ముందుగా గుర్తిస్తే అదుపు చేయవచ్చునీ నిర్లక్ష్యం వహిస్తే లివర్ సిర్రోసిస్ దశకు చేరి ప్రాణ హాని కలుగుతుందన్నారు. జ్వరం, వికారం,వాంతులు, మూత్రం పసుపు రంగులోకి మారడం,పొత్తికడుపు నొప్పి లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే హాస్పిటల్‌కి వచ్చి పరీక్షలు చేయించుకోవాల న్నారు. పుట్టిన పిల్లలకు హెపటైటిస్ వ్యాధికి సంబంధించి వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చిన్న పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చి తీసుకోవాలని అన్నారు. మంచి పోషక విలువలు ఉన్న వేడి వేడి ఆహారాన్ని తీసుకొని ప్రతి ఒక్కరు చేతులు పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శారద, సూపర్వైజర్స్ అంజయ్య, వెంకటరమణ, ఎంఎల్‌హెచ్ పిలు అశోక్, సాయి కుమార్, ఎల్టి ఉపేందర్,స్టాఫ్ నర్స్ యశోద,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్‌ఎంలు సరస్వతి, కవిత, విజయ రాజకుమారీ,అంజలి,అరుణ, సైదమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి**

హాలియా, జూలై28 (ప్రజాజ్యోతి) : అర్హులైన నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తుందని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడంతోపాటు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు కాలయాపన చేసి నిరుపేదలకు ఒక్క ఇల్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మిస్తామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అలుగుల బ్రహ్మారెడ్డి,అలుగుల చిన్న వెంకట్ రెడ్డి,అలుగుల రమణారెడ్డి,సజ్జల రఘుపతి రెడ్డి,కోట నాగిరెడ్డి, ఉడుతూరి ప్రభాకర్ రెడ్డి, కృష్ణమాచారి,నాగయ్య,బూడిద ఏసు,గార్లపాటి శేఖర్,గోవర్ధన్, కనకరాజు,కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## నరసింహాచార్యులకు గ్లోబుల్ ఎక్సలెంట్ స్టార్ ఇంటర్ నేషనల్ అవార్డ్



నార్కట్‌పల్లి, జులై 28 (ప్రజాజ్యోతి) : అంతర్జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ సేవట్రస్ట్ ఆధ్వర్యంలోతేది : 27న ఆదివారం రాత్రి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో మెజిస్ట్రేట్ మహావీర్ హెూటల్ వసిస్క బెంకూటి హాల్ లో మాంద్ర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం అర్చకులు డాఎం బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులకు అతర్జాతీయ తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్లోబుల్ ఎక్సలెంట్ స్టార్ అవార్డును బెంగుళూరులో ప్రముఖ వాస్తుజ్యోష్యాలు సిద్దాంతిఆచార్య డాఎం మోహన్ రావు శర్మగారి చేతుల మీదుగా ఈ అవార్డు ను ప్రధానం చేసిన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మాచవరం గౌరి శంకర్ అయోధ్య రామ మందిర బాలా రాముని బంగారు పాదికలు చేసిన పిట్టంపల్లి రామలింగాచారి0.5mm శివలింగాని పెన్సిల్ కొనపై గణపతి బొమ్మ గీసిన మొజంపల్లి శివరామాచార్యులు సోమ శతకం వ్రాసినసోమ బ్రహ్మాచారి కొత్తపేట నర్సింహ్మాచార్యులు సిద్దు వెంకట సుబ్బారావు ప్రముఖ కవి రచయిత నటుడునారబోయిన నరేష్ యాదవ్ S.V చారి డిబుల్ ట్రస్ట్ యజమాని చెన్నాపల్లి బసవయ్య శ్రీనివాసాచార్యులు రాజశేఖర్ సినినటుడుకొండ న మడి బాపూజి డా. వనం యాదగిరి లక్ష్మయ్య ప్రముఖ దర్శకుడు నటులు నిర్మతలు కవులు కళాకారులు వివిధ దేశాల నుండి అమెరిక జపాన్ చైనకెనడా ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ శ్రీలంక నెపాల్ దేశాలలలో ఉన్న తెలుగు వారు వివిధ రాష్ట్రాల నుండి ఈ పోగ్రాం వచ్చి అజరైన్నారు.

## మైనర్ బాలికను వేధించిన యువకునిపై పోస్కో కేసు నమోదు

చింతపల్లి జూలై 28 (ప్రజాజ్యోతి)ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధింపులకు గురిచేసిన ఘటనలో నిందితుడికి నల్గొండ ఎస్సి,ఎస్టి కోర్ట్ 3సంవత్సరాల 6నెలల జైలు శిక్ష తో పాటు 5వేల రూపాయల జరిమానా విధించినట్లు చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామూర్తి సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెలితే చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 2018సంవత్సరంలో గిరిక అనిల్ అనే యువకుడు మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడ్డాడని బాలిక తండ్రి ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి చింతపల్లి ఎస్ఐ నాగభూషణ్ రావు కేసు నమోదు చేసి సరైన ఆధారాలతో ఛార్జ్ షిట్ దాఖాలు చేశారు. పీపీ వేముల రంజిత్ కుమార్ కేసును వాదించగా వాదోపవాదల అనంతరం నల్గొండ ఏస్సీ/ఏస్టి కోర్టు నిందితుడికి 3సంవత్సరాల 6నెలల జైలు శిక్ష తో పాటు 5వేల రూపాయల జరిమానా విధిస్తునట్టు తీర్పు ను వెలువరించినట్టు ఎస్ఐ తెలిపారు. కేసులో సరైన ఆధారాలు సేకరించిన అప్పటి ఎస్ఐ నాగభూషణ్ రావు, ప్రస్తుత నాంపల్లి సి ఐ రాజు, ఎస్ఐ రామూర్తి తోపాటు సిడిఓ వెంకట కృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ కల్పన, లైజన్ అధికారులు, నరేందర్, మల్లికార్జున్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## రైల్వే లైన్, కాలువ కింద సేకరణ చేసిన భూములను రికార్డుల్లో తొలగించాలి



మిర్యాలగూడ, జూలై 28 (ప్రజాజ్యోతి) : మాడ్గులపల్లి మండలం గజాలపురం గ్రామ శివారులో లో రైల్వే, ఎస్ఎల్బిసి కాల్వ కింద సేకరించిన సర్వే నంబర్ 86, 98లలో ఉన్న భూములను రికార్డుల్లోంచి తొలగించాలంటూ ఆల్ ఇండియా కిసాన్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సర్వే నంబర్ లతో గందరగోళం సృష్టిస్తున్నారని వెంటనే రైల్వే కోసం, కాల్వ కోసం సేకరించిన భూములను రికార్డుల్లోంచితొలగించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

**డీఈఓ బిక్షపతి**






మిర్యాలగూడ, జులై 28 (ప్రజాజ్యోతి) : సంక్షేమ హాస్టల్ల నిర్వాహకులు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని నల్గొండ డీఈఓ బిక్షపతి ఆదేశించారు. సోమవారం మిర్యాలగూడకస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ కిచెన్ రూమ్లో వంట గదిని ఆహార సామాగ్రి పాత్రలను పరిశీలించి మాట్లాడారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్న తరుణంలో వార్డెన్లు సిబ్బంది అప్రమ త్తంగా ఉంటూ శానిటేషన్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థు లకు వేడివేడి ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. కార్య క్రమంలో స్పెషల్ ఆఫీసర్ పార్వతి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలని ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు

నడిగూడెం, జులై 28, ప్రజాజ్యోతి : మండల పరిధిలోని చాకిరాల గ్రామంలో గల సర్వే నెంబర్ 88,89 లలో గల ప్రభుత్వ భూమిని కొంతమంది కబ్జాదారులు ఆక్రమణ చేసారని, ఆక్రమణ దారుల నుండి భూమిని కాపాడాలని గ్రామ ప్రజలకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారము గ్రామంలోని సర్వేనెంబర్ 88 89 లలో గల ప్రభుత్వ భూమిని సర్వే చేసి కబ్జాదారులు నుండి భూమిని కాపాడి, ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమికి కొలత వేసి హద్దు రాళ్లు నిర్ణయించాలని, గతంలో ఈ భూమిలో గోడౌన్ నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించడం జరిగిందని అయినప్పటికీ ఆక్రమణదారులు ప్రభుత్వ అధికారులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేసి గోడౌన్ కట్టకుండా చేశారని తెలిపారు. ఆక్రమణదారుల నుండి ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకొని గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలకు కేటాయించి పేదలకు న్యాయం చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను వినతి పత్రంలో కోరారు. ఆక్రమణదారులు ఆ భూమిని కాళీ చేసే విధంగా ప్రభుత్వాధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆక్రమణదారులు హైకోర్టులో వేసిన రిట్ పిటిషన్ నెంబర్ 22315 వేసినప్పటికీ కోర్టు డిస్మిస్ చేసిందని తెలిపారు. ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరారు



## పిచ్చికుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు



భూదాన్ పోచంపల్లి, జులై 28 (ప్రజాజ్యోతి) : మండలంలోని వంకమామిడి గ్రామంలో ఆదివారం బోనాల పండుగ కావడంతో దాసరి శైలజ తన కొడుకు చింటూతో అమ్మగారింటికి వచ్చింది. సోమవారం ఉదయం వీధిలోని పిల్లలతో కలిసి ఆడుకుంటున్న చింటూని రెండు పిచ్చికుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. బాలుడికి తృటిలో పెను ప్రమాదం తప్పిందని వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని కుక్కల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని గ్రామస్తుల కోరుతున్నారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధి సహకరించాలి

కమిషనర్ జి. శ్రీనివాస్




మిర్యాలగూడ, జూలై 28 (ప్రజాజ్యోతి) : మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో చాల రోజుల నుండి పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేస్తున్నానని, పన్నులట కాలంలో చెల్లించి, మిర్యాలగూడ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. సోమవారం సాయంత్రం స్థానిక మునిసిపల్ కార్యాలయ ఛాంబర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టానని ఆయన తెలిపారు.మున్సిపాలిటీలో ఇప్పటివరకు 11 కోట్ల రూపాయలు నీటిపన్ను బకాయిలు ఉన్నాయని తాను బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు నెల రోజులలో రోజు 70,000 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నామని, ఇప్పటివరకు 7లక్షల రూపాయలు వసూలు చేశామని ఆయన తెలిపారు. ఆస్తిపన్ను వసూలుకు బృందాలు ఏర్పాటు చేసి వసూలు ముమ్మరం చేశానని, రూ5లక్షలు వసూలు చేశామని తెలిపారు. ఆస్తి పన్ను సంవత్సరానికి 9 కోట్ల రూపాయలు ఉండగా పన్ను సవరణచేపట్టామని, నూతన భవనాలకు అంచనా పన్ను విధిస్తున్నామని దీంతో ఆస్తి పన్ను ద్వారా 16 కోట్ల రూపాయలు వసూలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలో 48 చోట్ల చేసిన లే అవుట్ల ద్వారా మున్సిపాలిటీకి వచ్చిన 10 శాతం భూమి ఆక్రమణకు గురికాకుండా భూమి చుట్టూ ఫెన్సింగ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. రక్షిత మంచి నీటి సరఫరా పారిశుధ్యం మెరుగు పరచే చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.ఆయన వెంట డి ఈ వెంకన్న ఉన్నారు.

## ఆరోగ్య పరుగులో పాల్గొన్న ఐసిసిసి ఇంటలిజెన్స్ సీఐ దుబ్బ కిషన్‌లి



వలిగొండ, జులై 28 ( ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బ మల్లయ్య కుమారుడు దుబ్బ కిషన్ ఐసీసీసి ఇంటలిజెన్స్ లో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన మహారాష్ట్రలో జరిగిన భారమతి రన్నింగ్ సొసైటీ వాళ్ళు నిర్వహించిన ఆరోగ్య పరుగు పోటీల్లో పాల్గొని పూణే నుండి బారమతి వరకు యున్న 100 కిలోమీటర్ల దూరాన్ని 4 గం,, 30 నిముషాలలో పూర్తి చేసుకొని మహారాష్ట్ర మంత్రి ఇంద్రనీల్ నాయక్ తో ఒక మెమోటోను అందుకోవడం జరిగింది.ఆయనకు ఈ సందర్భంగా స్నేహితులు, సన్నిహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

ఎస్ ఐ బండి.సాయి ప్రశాంత్



హాలియా, జూలై28 (ప్రజాజ్యోతి) : శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కృషి చేస్తానని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ పేర్కొన్నారు. మిషన్ పరివం-్తన్ కార్యక్రమంలో భాగంగా మారేపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పోలీస్ అధికారి ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు సైబర్ నేరాలు శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహిస్తానని,ప్రజలతో సమన్వయం కొనసాగిస్తూ న్యాయమైన పద్ధతిలో విధులు నిర్వహిస్తానని చెప్పారు.నేరాలను అరికట్టేందుకు పోలీస్ విభాగం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు మండలంలో నేరాల నియంత్రణకు ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.గ్రామాలలో ఎక్కడైనా అక్రమ దందాలు కొనసాగితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలన్నారు.మద్యం,గుట్కా, తంబాకు,ఖైనీ వంటి వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని తెలిపారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపరాదరని సూచించారు.వాహన తనిఖీల్లో సంబంధిత డాక్యుమెంట్లు లేనట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్ట పగలే దొంగతనం

6తులాలు బంగారం, 50 వేలు దోపిడీ



పాలక వీడు, జులై 28 (ప్రజాజ్యోతి) : పాలకవీడు మండలం కల్మెట్ తండా గ్రామ నివాసి అయిన బాణావత్ వెంకటి తండ్రి రాంచంద్, వయస్సు: 50 సం!!, వృత్తి: వ్యవసాయం ఉదయం 10 గంటల సమయము లో బార్య భర్తలు పొలం వద్దకు వెళ్ళి మధ్యాహ్నం 2-30 గంటలకు ఇంటికి వచ్చినాడు. ఈ మద్య సమయము లో గుర్తు తెలియని వ్యక్తులు బాణావత్ వెంకటి ఇంటికి వేసిన తాళం ను పగలగొట్టి ఇంట్లోకి వెళ్ళి బీరువా తాళం చెవి తో బీరువా లను తెరిచి అందులో గల అందాజ 6 తులాల బరువు గల బంగారు వస్తువులు, రూ!! 50,000/- లు దొంగిలించుకు పోయినారుని, బాణావత్ వెంకటి ఇచ్చిన ధరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ కోటేష్ తెలిపారు.

## మహిళలకు రక్షణ గా 181టోల్ ఫ్రీ నెంబర్



మిర్యాలగూడ,జూలై 28, (ప్రజాజ్యోతి): మహిళల సహాయం, రక్షణ కోసం నిర్దేశించిన టోల్ ఫ్రీ నంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ మహిళలపై గృహింస, పని చేసే కోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు పాల్పడితే వెంటనే 181కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 181కు చేయాలని ఆమె కోరారు. మహిళా సమస్యలపై సలహాలు, కౌన్సెలింగ్, రక్షణకైహెల్ప్ లైన్ నంబర్ 181కు ఫోన్ చేయాలని ఆమె కోరారు. అదేవిధంగా చైల్డ్ లైన్ హెల్ప్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేయాలని ఆమె కోరారు.అదేవిధంగా బాల్యవివాహాలు నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు తమ శాఖ ప్రయత్నిస్తున్నదని ఆమె తెలిపారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి బాట నిర్వహించడం వల్ల 211 అంగన్వాడిల్లో సుమారు 2,862 పిల్లలు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. అయి-ంతే కొంత మంది పిల్లలు హాజరు కావడం లేదని, కొంత మంది పిల్లలు హాజరైన పిల్లలు కొంత సమయం ఉండి వెళ్లి పోతున్నారని ఆమె తెలిపారు. వారిని చైతన్య పరచేందుకు తను సూపర్ వైజర్లు ఇంటింటికీ తిరిగి అంగన్వాడీకి నిరంతరాయం వచ్చేలా ప్రత్యేక కార్యక్రమం%% నిర్వహిస్తామని ఆమె తెలిపారు. అంగన్వాడిల్లో ప్రభుత్వ పరంగా లబించే లబ్ది గురించి తెలియజేస్తామని ఆమె తెలిపారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత ఉన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



వలిగొండ, జులై 28 (ప్రజాజ్యోతి) : భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చందా మహేందర్ గుప్తా, మండల ఎన్నికల ప్రభారీగా హాజరై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపిటిసిలు, జెడ్పిటిసి ఎన్నికలకు అభ్యర్థులను నిలబెట్టి, వారి గెలుపుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై కష్టపడి పని చేసి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ చేసినటువంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని కార్యకర్త బంధువులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి, జిల్లా నాయకులు బందారపు లింగ స్వామి , రాచకొండ కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యు లు ఎలిమినేటి వెంకటేశం, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చు శ్రీనివాస్, పాక పుల్లయ్య, బంధారపు రాములు, మంద నరసింహ, మాజీ అధ్యక్షులు రామ నర్సు , మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చగిరి,మండల ఉపాధ్యక్షులు గంగాధరీ దయాకర్, మందుల నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, యువ మోర్చా జిల్లా కార్యదర్శి అమరేందర్, బుంగమట్ల మహేష్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లెర్ల నరసింహ, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కొత్త రామ చంద్రు, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి పాతకోట నరేష్, పెద్ద కిట్టు, వెంకటేశం, జంగయ్య, మహేష్, కుమారు స్వామి, లాలయ్య , రమేష్, దానయ్య, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్ పెంచాలని సమావేశం



చండూరు, జులై 28 ( ప్రజాజ్యోతి): ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ చేయూత పెన్షన్దారుల మునుగోడు నియోజకవర్గ స్థాయి సమావేశం ఎమ్మార్పీఎస్ చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు ఏసు మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెన్షన్ దారుల పెన్షన్ పెరగాలని మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు చేనేత కార్మికులకు కల్లుగీత కార్మికులకు బీడీ కార్మికులకు ఒంటరి మహిళలకు ఎలక్షన్ల ముందు తమ పార్టీ మేనిఫెస్టో లో పెన్షన్లు పెంచుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పెన్షన్దారుల సమస్యలను పట్టించుకోవడం లేదు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే విధంగా వృద్ధులకు వితంతువులకు 2000 ఉన్న పెన్షన్ 4000 కు, వికలాంగులకు 4000 ఉన్న పెన్షన్ 6000 కు, శరీరంలో నరాలు కండరాలు సచ్చుబడినటువంటి వికలాంగులకు 15000 పెన్షన్ ఇవ్వాలని మందకృష్ణ మాదిగ పోరాడుతున్నారు. ఈ ఉద్యమంలో ప్రతి గ్రామం నుంచి ప్రతి పెన్షన్దారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రతి గ్రామంలో ఉన్న పెన్షన్ దారులను కూడగట్టి ఆగస్టు ఒకటవ తేదీన మిర్యాలగూడలో జరిగే నల్లగొండ జిల్లా మహాసభ ను విజయవంతం చేయాలని ఉప్పల్ కొనిచ్చారు. ఆగస్టు 13 వ తేదీన హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే పెన్షన్ దారుల మహాగర్జన ను విజయవంతం చేయడం కోసం ఈ రోజు నుండే ప్రతి గ్రామము మండలంలో పెన్షన్ దారుల కమిటీలు వేసుకొని వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు కల్లుగీత కార్మికులు బీడీ కార్మికులు అందరూ ఏకమై పెన్షన్ పెంచుకొని సాధించే అంతిమ యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధపడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్లగంటి రమేష్ మాదిగ బరిగల లింగయ్య మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు కురుపాటి శంకర్ మాదిగ మునుగోడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య మాదిగ వికలాంగుల మండల అధ్యక్షులు ఆకారపు వెంకన్న, తలారి సహదేవులు, మ్యాతరి రాములు, ముత్యాలు కొండ అలివేలు ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ విరిగి చరణ్ మాదిగ నరేష్ మాదిగ నరసింహ మాదిగ లింగయ్య మాదిగ వంశి మాదిగ నరసింహ మాదిగ శంకర్ మాదిగ వికలాంగుల నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 24 గంటల్లో దొంగలను పట్టుకున్న పోలీసులు

**ముగ్గురు నిందితులు అరెస్ట్, పరారీలో మరో నిందితుడు**

**నిందితుల నుంచి రూ. 4 లక్షల నగదు, 5 గ్రాముల బంగారం బిస్కెట్, వాహనం, మొబైల్ ఫోన్లు స్వాధీనం**





చౌటుప్పల్, జూలై 28 (ప్రజాజ్యోతి) : చౌటుప్పల్ పట్టణంలోని చిన్న కొండూర్ రోడ్ లోని మసీదు వద్ద కారులో పెట్టిన రూ. 4 లక్షల నగదును దొంగిలించిన దొంగల ముఠాను 24 గంటల్లో చౌటుప్పల పోలీసులు చేదించారు. నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి చోరీ చేసిన 4 లక్షల రూపాయల నగదును, 5 గ్రాముల బంగారం బంగారం బిస్కెట్ ను, సెల్ ఫోన్లు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మసీదు వద్ద వీరగంధం శ్రీనివాస్ తన కారులో ఉంచిన రూ. 4 లక్షల నగదును దుండగుడు శివ అలియాస్ పుల్లారావు అపహరించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఏసీబీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలో ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా సోమవారం ఉదయం ధర్మోజిగూడ గ్రామం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. నిందితులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల నెహ్రూ నగర్ కు చెందిన వేముల పుల్లారావు అలియాస్ శివ (38), కర్నూలు జిల్లా కల్లూరు మండలం లోని శరీన్ నగర్ కు చెందిన కర్వాల సునీల్ కుమార్ (45), పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం చంద్రపాలెం కు చెందిన మిద్దె జగదీష్ బాబు (46) పట్టుబడగా మరో నిందితుడు బతుల సాంబ శివారావు పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుండి రూ. 4 లక్షల నగదు, 5 గ్రాముల బంగారు బిస్కెట్, మొబైల్స్, మొబైల్ నంబర్లు, అద్దెకు తీసుకున్న వాహనం, ఇతర పరికరాలు స్వాధీనం చేసుకొని నిందితులను విచారించగా తమ నేరాన్ని అంగీకరించినట్లుగా తెలిపారు. నిందితులు గతంలోనూ నకిలీ నోట్ల చెలామని, నకిలీ బంగారం కేసులలో అరెస్ట్ అయినట్టుగా విచారణలో వెల్లడైందని, ఈ కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి త్వరలో చార్జిషీట్ దాఖలు చేస్తామని చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. కాగా కేసును వేగవంతంగా చేదించిన ఇన్స్పెక్టర్ ను, ఇతర పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.

# పూలే వసతిగృహం ఆకస్మిక తనిఖీ

**యాదాద్రి భువనగిరి సీఈవో శోభారాణి**



చౌటుప్పల్, జులై 28 (ప్రజాజ్యోతి) : సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ సీఈవో ఎన్ శోభారాణి అధికారులను ఆదేశించారు. చౌటుప్పల్ మండలంలోని తూప్రాన్ పేట గ్రామంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని ఎంపీడీఓ సందీప్ కుమార్ తో కలిసి ఆమె సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాత్రి వసతిగృహంలోనే బస చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, వంటలను ఆమె పరిశీలించారు. విద్యా బోధన, హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురించి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తుందని ఆమె తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సీఈఓ శోభారాణి తెలిపారు. గురుకుల వసతి గృహాల నిర్వహణపై సంబంధిత వార్డెన్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆమె సూచించారు. ముందుగా గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు శోభారాణి శంకుస్థాపన చేశారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం

**టి.పి.సి.సి. సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్**



నాగారం, జులై 28 (ప్రజాజ్యోతి) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం సమాయత్తం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒక పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు ఆదేశాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాలతో జిల్లా మాజీమంత్రి వర్యులు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాలతో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోతంరెడ్డి సూచనతో కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకుపోయి పల్లెపల్లెలో ప్రజాసమరభేరి మ్రోగించి తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గం స్థాయిలో స్థానిక ఎన్నికలకు సాంస్కృతిక సేన సమరబేరి అనే నినాదాంతో ప్రజల్లోకి వెళ్లి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలన్ని ప్రతిపల్లెకు తీసుకుపోయి పార్టీ గెలుపేలక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. తల్లి సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు కానుకగా ఇచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న తెలంగాణ ప్రజలు కలలు గన్న ఇందిరమ్మ రాజ్యాన్ని స్వరాష్ట్రంలో ప్రజలు ప్రజాసంక్షేమ పథకాలతో సుఖశాంతులతో వర్ధిల్లుతూ ప్రజా ప్రభుత్వానికి బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన అధ్యక్షులు వంగూరి నరేష్, ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరుశురాం, తుంగతుర్తి మండల అధ్యక్షులు కొమ్ము ఆంజనేయిలు, తదితరులు పాల్గొన్నారు.



# లిటిల్ ఛాంపియన్స్ 7 క్రికెట్ టోర్నీ ప్రారంభం

**వేణుగోపాల్ రెడ్డి**

మిర్యాలగూడ, జూలై 28 (ప్రజాజ్యోతి) : గ్రామీణ క్రికెట్ క్రీడాకారులు ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపూ రాజీవ్ గాంధీ స్టేడియంలో లిటిల్ పాఠశాల స్థాయి ఛాంపియన్స్ క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో సత్తా చాటాలన్నారు. టోర్నమెంట్ ఎస్పిఆర్ స్కూల్, కాకతీయ స్కూల్స్ మధ్య తొలి మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షులు ఎస్ఎస్పి శ్రీనివాస్, ఆడవత్ అశోక్, జిమ్ రవి, అతీఫ్ నిర్వాహకులు మోయిద్ మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో క్రికెట్ పోటీలలో మ్యాచ్ లను ఆడి ప్రతిభను కనబరచాలన్నారు.

